క్లుప్తంగా

నేడు చాపాడులో వలంటీర్లకు వందనం

చాపాడు : స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలోని వైఎస్ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం గ్రామ వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి మహబూబ్‌బీ తెలిపారు. మధ్యాహ్నం 2.30గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎంపీపీ లక్షుమయ్య పాల్గొని వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరిస్తారన్నారు.

వసతి గృహం పరిశీలన

మైదుకూరు : మైదుకూరు బీసీ బాలుర వసతి గృహాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి బద్వేల్ గురుమూర్తి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డి బాబు ఆదివారం పరిశీలించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిగత శుభ్రత ఆరోగ్య సూత్రాలను వివరించారు. వసతి, భోజన సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బేరీల శ్రీనివాసులు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం విభాగం జిల్లా అధ్యక్షుడు మణికుమార్ పాల్గొన్నారు.

నేడు మూడో వార్డులో ప్రచారం

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

కాలినడకన చర్చి సందర్శన



కాలినడకన వచ్చిన భక్తులతో చర్చి కమిటీ సభ్యులు

కలసపాడు : స్థానిక సగిలేరు ఒడ్డున ఉన్న సీఎస్ఐ చర్చిని నంద్యాల జిల్లా తోడెండ్లపల్లెకు చెందిన భక్తులు ఆదివారం కాలినడకన వచ్చి సందర్శించారు. లెంట్ దినాలను పురస్కరించుకుని చర్చిలో సామూహిక ప్రార్థనలు చేశారు. చర్చి చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవ. సంజయ్ మధుబాబు, రెవ. ఆశిష్‌గాబ్రియేల్‌బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో క్షయ వ్యాధి నివారణ



పౌష్టికాహారాన్ని అందజేస్తున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధి నివారించవచ్చని కల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లె గ్రామాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఉప్పరపల్లె గ్రామాన్ని టీబీ ముక్త పంచాయతీ కింద ఎంపిక చేయడంతో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అధికారులు ఆరా తీశారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందిస్తామని సీహెచ్‌ఓ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ మున్నా, కల్లూరు ఎంపీహెచ్ఎస్ మాధవరెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప నగరం పాతబస్టాండులో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాల ద్వారా ఎయిడ్/హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం అధికారి వేంపల్లి భాస్కర్ మాట్లాడారు.

సిద్ధం సభకు తరలిన జనం

అనంతపురం జిల్లా రాప్తాడు వేదికగా జరుగుతున్న వైఎస్ఆర్‌సీపీ సిద్ధం సభకు ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు నియోజకవర్గాల నుంచి జనం పోటెత్తారు. వందలాది వాహనాలలో తరలి వెళ్లారు. ఉదయం వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.



ప్రొద్దుటూరు : సిద్ధం సభకు వెళుతున్న ఎమ్మెల్యే రాచమల్లు, పార్టీ నేతలు



ఖాజీపేట: భోజనం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

భోజన వసతులను వీక్షించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజక వర్గం నుంచి వంద బస్సులు, వ్యాన్లు, ఇతర సొంత వాహనాల్లో అనంతపురం జిల్లాలో జరిగే సభకు వెళ్లారు. సభకు వెళ్లే వారికి భోజన ఏర్పాట్లను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పర్యవేక్షించారు. జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇది వరకూఎన్నడూ లేని విధంగా రాప్తాడులో జరిగే సిద్ధం సభకు కార్యకర్తలు, నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రా రెడ్డి, శేఖర్ యాదవ్, మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, బండారు సూర్యనారాయణ, నూరి, ఫరీద్ బాషా, యాకోబ్, అంజి, సుదర్శన్, రాయపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా..

ఖాజీపేట: ఖాజీపేట మండలం నుంచి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబూబకర్ సిద్ధిక్, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా ఆధ్వర్యంలో తరలివెళ్లారు. జై జగన్ అంటూ నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలు ఉత్సాహంగా వెళ్లారు.

భోజనాలు పరిశీలించిన ఎమ్మెల్యే

మైదుకూరు నియోజకవర్గం నుంచి వచ్చే పార్టీ కార్యకర్తలు నాయకులకు శింగనమల చెరువు వద్ద ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు. వచ్చిన వారికి స్వయంగా వడ్డించి సభకు పంపారు. సభ ముగిసిన తర్వాత ఎవరికీ ఇబ్బంది లేకుండా భోజన వసతి కల్పించారు.

పార్టీ జెండాలతో..

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం తరలివెళ్లాయి. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం బాషా, రాళ్లపల్లె రవికుమార్, తదితరుల నాయకత్వాన రాప్తాడుకు తరలివెళ్లారు. జగనన్న బొమ్మతో ప్లకార్డులు, జెండాలు పట్టుకుని జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

మూడు బస్సులలో..

కలసపాడు : వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగురివిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, నారాయణయాదవ్ ఆధ్వర్యంలో మూడు బస్సులలో బూత్ అధ్యక్షులు, కో కన్వీనర్లతో పాటు నాయకులు ఆదివారం సభకు వెళ్లారు.

భారీగా తరలింపు

అట్లూరు : అట్లూరు మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టరు రొండా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బస్సులు, కార్లలో వందలాదిగా వెళ్లారు. మల్లికార్జునరెడ్డి, గంగయ్య, లక్ష్మిరెడ్డి, సుబ్బరాయుడు, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

బి. కోడూరు నుంచి..

బి.కోడూరు : వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు ఆదివారం బస్సులలో భారీగా తరలివెళ్లారు. నాయకులు పిచ్చిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మునిరెడ్డి, దుగ్గిరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శేషారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 బస్సుల్లో..

బద్వేలు అర్బన్ : బద్వేల్ మున్సిపాలిటీ, రూరల్ గ్రామాల నుండి 12 బస్సుల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అనంతపురంలో జరిగే సిద్ధం సభకు తరలివెళ్ళారు. స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాల వద్ద కుడా చైర్మన్ గురుమోహన్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలసపాడు : సభకు బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు



బద్వేలు అర్బన్: సభకు తరలివెళుతున్న మున్సిపాలిటీ నాయకులు



అట్లూరు : కార్యక్రమానికి వెళ్తున్న ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి



బి.కోడూరులో జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న నాయకులు

వైభవంగా పోతురాజు విగ్రహ ప్రతిష్ట



పూజలందుకుంటున్న పెద్దమ్మ



ప్రత్యేక అలంకరణలో పోతురాజు

రాజుపాళెం : మండలంలోని కొట్టాల గ్రామంలో ఆదివారం గ్రామ దేవత పెద్దమ్మ, పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. వేడుకలకు వివిధ గ్రామాల నుంచి బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు అమరేశ్వరి, స్థానికులు పోచన రమేష్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు.

ఆలయ అభివృద్ధికి కృషి

జమ్మలమడుగు రూరల్ : ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడు మల్లెంకొండు సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన కమిటీ ఎంపికను ఆలయ ట్రస్టీలు కర్నాటి జనార్దన్, వంకధార నటరాజ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపికను నిర్వహించారు. అధ్యక్షుడిగా మల్లెంకొండు సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి మలిపెద్ది వెంగయ్య, కోశాధికారి సన్నితి సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేశారు.

24 నుంచి కాశినాయన ఆరాధనోత్సవాలు

సిద్దవటం : మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న శివునినల్లె గ్రామానికి ఎదురుగా వెలసిన కాశిరెడ్డి నాయన 22వ ఆరాధనోత్సవాలు ఈనెల 24వ తేదీ నుంచి జరుగనున్నట్టు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాల్లో భాగంగా ఈనెల 24న స్వామికి పూజలతోపాటు అశ్వర్థ నారాయణ స్వామి కల్యాణం జరిపిస్తున్నట్టు పేర్కొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 25న ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు వంటి పూజా కార్యాక్రమాలను చేస్తామన్నారు. అనంతరం చెక్క భజన, కోలాటం, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం జరుగుతాయన్నారు.

గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గలేటిపల్లి–కొత్తపేట సరిహద్దుల్లో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు నిర్వహించారు. కోరికలు తీరిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో విందు భోజనాలను చేశారు. ఆలయ ఆవరణలోని సాయిబాబా, వైద్యనాథీశ్వరుడు, అక్కదేవతలు, నవగ్రహాలు, వీరభద్రుడు, ఆంజనేయస్వామిలకు పూజలు నిర్వహించారు.

మార్కెట్‌ను పూర్తిచేసే బాధ్యత మాదే

ప్రొద్దుటూరు : కూరగాయల మార్కెట్‌ను పూర్తిచేసి వ్యాపారులకు అప్పగించే బాధ్యత తమదేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక అనిబిసెంట్ మైదానంలో తాత్కాలిక కూరగాయల మార్కెట్ వద్ద ఎమ్మెల్యేఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం నిర్మించిన మార్కెట్‌ను తొలగించి రూ.50 కోట్లతో కొత్త మార్కెట్ నిర్మిస్తున్నామన్నారు. జగనన్న పుట్టిన రోజున వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని అన్నారు. ఆయన వెంట మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.



కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ట వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీసీతారామ, లక్ష్మణ మూలవిరాట్



రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేముల : మండలంలోని పెర్నపాడు గ్రామంలో శ్రీరామాలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు అట్టహాసంగా ముగిశాయి. గ్రామంలో రూ.1.50 కోట్లతో నూతనంగా రామాలయాన్ని నిర్మించారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజల అనంతరం శ్రీసీతారాముల, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను కిరణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహ ప్రతిష్టలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశా రు. అనంతరం భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

సింహాద్రిపురం : మండలంలోని లోమడ గ్రామంలో ఆదివారం ఆలయంలో సీతారామ, లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట వేడుకలకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీ పీ నాయకులు పవన్‌చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉత్తమ భవిత



మల్లికార్జున రావుకు జ్ఞాపికను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం సుధీర్ తదితరులు

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక వైఎంఆర్ కాలనీ సాయి కుటీర్ రోడ్డులోని గౌతమ్ హైస్కూల్‌లో ఆదివారం పాఠశాల 36వ వార్షికోత్సవం నిర్వహించారు. మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. కరస్పాండెంట్ టి.సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, ఉన్నత స్థానాల్లో నిలిచి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ మునిస్వామి నాయుడు, ఎస్.హర్షప్రియ, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్కారు బడి.. వసతుల ఒడి

నేడు 150 మందితో కళకళ

బి.కోడూరు : గత ప్రభుత్వాల పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు.

మధ్యాహ్న భోజనం ద్వారా సరైన పౌష్టికాహారం అందేది కాదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రక్షాళన చేశారు.

నాడు ఇలా..

మండలంలోని మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో గతంలో సరైన గదులు, మౌలిక వసతులు లేవు. తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలకు వేల రూపాయలు వెచ్చించి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు పడరాని పాట్లు పడేవారు.



నాడు–నేడు ద్వారా సుందరంగా పాఠశాల



విద్యార్థులతో కళకళలాడుతున్న మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల

నేడు ఇలా..

కోడూరు మండలం మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల కార్పొరేట్ పాఠశాలల దీటుగా అన్ని వసతులు, హంగులతో సుందరంగా రూపుదిద్దుకుంది. గతంలో తక్కువ మందితో పాఠశాల వెలవెలబోయి కనిపించేది. నేడు 150 మందితో కళకళ లాడుతుంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి, దుస్తులు, సంచులు, పుస్తకాలు, బూట్లు అందించడం, జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టికాహారం అందించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. 'నాడు–నేడు' కింద పాఠశాల ఆధునీకరణకు సుమారు రూ.48 లక్షల నిధులు ఖర్చు చేశారు. నూతన ప్రహరీ, తరగతి గదుల ఆధునీకరణ, మరుగుదొడ్లు, తాగునీరు, వంటశాల, భోజనశాల, డిజిటల్ బోర్డులు, ఏర్పాటు చేశారు. దీంతో తరగతి గదుల్లో సరిపడా విద్యార్థులతో కళకళలాడుతోంది.

విద్యపై ప్రభుత్వం చొరవ చూపింది



గతంలో మాదిరి కాకుండా ప్రస్తుత ప్రభుత్వం విద్యపై ప్రత్యేక చొరవ చూపడంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలో ఆధునిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది.

- రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు, ప్రాథమికోన్నత పాఠశాల, మేకవారిపల్లె, బి.కోడూరు మండలం

ఆంగ్ల మాధ్యమంతో ఆనందం



ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల మాదిరి ఆంగ్ల విద్య అందిస్తోంది. ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోవడం వారి తల్లిదండ్రులకు ఆనందం కలిగిస్తోంది.

- రమణ, ఉపాధ్యాయుడు, ప్రాథమికోన్నత పాఠశాల, మేకవారిపల్లె, బి.కోడూరు మండలం

డిజిటల్ క్లాసులతో ఉపయోగం



ప్రభుత్వం డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసి డిజిటల్ క్లాసుల ద్వారా విద్యాబోధన అందిస్తున్నాం. అందరికీ పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతున్నాయి. ఆన్‌లైన్‌లో లర్నింగ్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే బోధన బాగుంది.

- హరికృష్ణ, విద్యార్థి, 7వ తరగతి, ప్రాథమికోన్నత పాఠశాల, మేకవారిపల్లె, బి.కోడూరు మండలం